విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 26 అక్టోబరు 2024 8 పేజీలు

బెల్టుకు సిద్ధం

- యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన
- అక్రమ అమ్మకాలకు ఏర్పాట్లు
- స్థానిక పెద్దలతో మద్యం వ్యాపారుల మంతనాలు
- సాఫీగా సాగడానికి సహకరించాలని వినతి

పట్టణాలు, గ్రామాలలో బెల్ట్ షాపులకు మద్యం వ్యాపారులు తెరతీస్తున్నారు. లైసెన్స్ షాపుల నుంచి బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా, అమ్మకాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరుతున్నట్లు తెలిసింది.

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. గత వైసీపీ ప్రభుత్వం సొంతంగా మద్యం వ్యాపారం చేయగా కూటమి ప్రభుత్వం గతంలో మాదిరిగా ప్రైవేటు దుకాణాలకు అనుమతి ఇచ్చింది.వైసీపీ హయాంలో నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయించగా, తాము అధికారంలోకి వస్తే ప్రముఖ కంపెనీల మద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, తక్కువ ధరకు విక్రయించేలా చర్యలు చేపడతామని గత ఎన్నికల సమయంలో కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ ప్రకారం నూతన మద్యం పాలసీని ఇటీవల ప్రకటించి,ఈ నెల 16వ తేదీ నుంచి ప్రైవేటు మద్యం దుకాణాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో మందుబాబులు సంతోషించారు. లాటరీలో మద్యం షాపులను దక్కించుకున్న వ్యాపారులు అక్రమ మార్గాలకు తెరతీస్తున్నారు. తమ దుకాణాలు లేని గ్రామాలతోపాటు దుకాణాలకు దూరంగా వున్న ప్రాంతాల్లో 'బెల్టు' విక్రయాలకు ఏర్పాట్లు మొదలు పెట్టారు.వైసీపీ పాలనలో గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు దుకాణాల్లో మద్యం అమ్మకాలు విపరీతంగా సాగాయి. ఎమ్మార్పీ కన్నా ఎక్కువ రేటుకు విక్రయించారు. దీంతో అప్పటి ప్రభుత్వ తీరుపై మందు బాబులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో కూడా బెల్టు దుకాణాల సంస్కృతి కొనసాగడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. లాటరీ ద్వారా మద్యం దుకాణాలను దక్కించుకున్న వ్యాపారులు.. గ్రామాలలో బెల్టు అమ్మకాల కోసం స్థానిక పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. తమ బెల్టు వ్యాపారం సాఫీగా సాగడానికి సహకరించాలని కోరుతున్నట్లు తెలిసింది. కాగా బెల్ట్ దుకాణాలలో కల్తీ మద్యం జరిగే అవకాశం ఉందని,తక్కువ ఖరీదు గల మద్యాన్ని ఎక్కువ ఖరీదు గల కంపెనీల సీసాల్లోకి మార్చి అమ్ముతారని, అంతేకాక బాటిల్ పై రూ.30నుంచి రూ.100 వరకు అధికంగా వసూలు చేస్తారని ముందు బాబులు వాపోతున్నారు.

బెల్ట్ షాపుల కోసం ఊరూరా పోటీ

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో బెల్ట్ షాపుల కోసం పోటీపడే వారి సంఖ్య ▶మిగతా 2లో..

రహదారి ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కోర్టు హాలు నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించి, జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో రోడ్లు ప్యాచ్ వర్క్ మరమ్మతులు చేయడానికి అంచనాలను తయారుచేసి అనుమతికి పంపించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ఉండే కల్పనా జంక్షన్ రోడ్, జగన్నాథ పురం బ్రిడ్జి, పీఆర్ గవర్నమెంట్ కాలేజ్ సెంటర్‌లో రోడ్లు వైన్డింగ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లాలో దీపాలు లేని జంక్షన్లు, అప్రోచ్ రోడ్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నందున వాటి వద్ద కాషన్ లైట్లు, హైమాస్ట్ లైటింగ్, వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని హైవే అథారిటీస్ అధికారులను కోరారు. జగన్నాథపురం బ్రిడ్జి, కల్పన సెంటర్ల వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డిటిసి శ్రీధర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ఆసుపత్రిలో చేరిన వారి వివరాలు తక్షణమే పోలీస్ అధికారులకు తెలిపే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ జి.కాంతు, ఇన్చార్జి డిఎంహెచ్వో డాక్టర్ ఆర్. రమేష్, డిసిహెచ్ఎస్ ఎన్ స్వప్న, కాకినాడ ఆర్ అండ్‌బి ఈఈ టి. రమేష్, పెద్దాపురం వెంకటేశ్వరరావు, ఎన్‌హెచ్ అధికారులు, ఆర్ఎం ఆర్టిసీ శ్రీనివాసరావు, మున్సిపల్, పంచాయతీ, రవాణా, పోలీస్ తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదల భూములపై పెద్దల కన్ను

విశాలాంధ్ర- నూజివీడు : అనేక సంవత్సరాలుగా పేదల సాగులో ఉన్న అటవీ బంజర భూములను హస్తగతం చేసుకునేందుకు ల్యాండ్ మాఫియా ప్రయత్నాలు మొదలుపెట్టింది. రెండు దశాబ్దాల క్రితం నూజివీడు మండలంలోని సిద్ధార్థ నగర్ కొండకోనల్లో ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే వందల ఎకరాల భూమిని దొంగ పట్టాల ముసుగులో ఆక్రమించేందుకు భూ బకాసురులు చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టి ఆ రోజుల్లో ఆ ప్రాంత గిరిజనం సీపీఐ ఆధ్వర్యంలో మహోద్యమాన్ని నడిపి స్వాధీనం చేసుకున్నారు. నాటినుండి ఆ బంజరు భూముల్లో సాగు చేస్తూ గిరిజనులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ఇక్కడ సాగు చేస్తున్న గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగు

హక్కుల పట్టాలను ఇచ్చారు. దీనితో నాటివరకు రైతు కూలీలుగా ఉన్న ఆ ప్రాంత గిరిజనలు రైతులుగా మరి మామిడి మొక్కలను నాటి వాటి నుండి ఫలసాయాన్ని పొందుతున్నారు. ఈ భూముల్లో ప్రభుత్వం పలు పథకాల కింద బోర్లను సైతం వేసి ఇక్కడ రైతులకు ▶మిగతా 2లో..

ప్రయాణంలో హెల్మెట్ ధరించకపోతే చర్యలు

- కలెక్టర్, ఎస్పీ హెచ్చరిక
- రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేనిపక్షంలో శిక్షార్హులవు తారని కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ రోడ్డు భద్రతా చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ చాలా మంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నార న్నారు. అందువల్ల ఇకనుండి హెల్మెట్ ధరించని వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఏలూరులో ▶మిగతా 2లో..

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర -నూజివీడు: పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఆస్పత్రి ఖర్చులు పెనుభారం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రం లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నూజివీడు ముద్రబోయిన కార్యాలయంలో నూజివీడు మండలం లైన్ తండా కు చెందిన బాణావతు తులసీ రామ్ కి రూ. 15,688, బాణావతు లక్ష్మికి రూ.25,000చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా కోట్లు ఖర్చు చేసి పేదలకు వైద్యం అందించిందని, కానీ వైసీపీ ప్రభుత్వం ఈ సహాయాన్ని నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : పాఠశాలల పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని ఆయా మండల అధ్యక్షురాలు ఎన్. విజయలక్ష్మి అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ముదినేపల్లి తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలలో ఉన్న వారు సుమారు 1900 మంది ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వేతనం తక్కువ పని భారం ఎక్కువగా ఉందన్నారు. ప్రతినెల 5 లోపు వేతనాలు చెల్లించాలన్నారు. 3 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాదబీమా ఇచ్చి ఇ.ఎస్.ఐ సౌకర్యం కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్ఇవో , డిప్యూటీ తహసిల్దార్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కే నాగరాణి, కోశాధికారి పి.వెంకటపద్మ, వి. కరుణ, పి. రేణుక, డి.మణి, పి. పెద్దింట్లమ్మ, సిహెచ్ నాగజ్యోతి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

విశాలాంధ్ర -పెంటపాడు: వైసీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా వడ్డీ రఘురామ్ నాయు డుని పెంటపాడు మండలం కస్పా పెంటపాడు, ఉమా మహేశ్వరం, యనాలపల్లి గ్రామాల నుండి సుమారు 200 మంది వైకాపా నాయకులు, కార్యకర్తలు, మర్యాద పూర్వకంగా ఆయనను ఇంటి వద్ద కలిశారు. రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షుడుగా నియమితులు అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా వడ్డీ రఘురామ్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ వైకాపా కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ఆంజ నేయులు, మాజీ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, ఎంపీటీసీ లు మార్లపూడి సుబ్బారావు, వీరమల్ల వెంకన్న, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లయింటు అయిన **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**, విజయవాడవారు క్రింద తెలిపిన ఆస్తిలోవున్న ఇన్‌వెంటరీ ఐటమ్స్ స్వాధీనము చేసుకునే నిమిత్తం (క్రిమినల్ ఎం.పి. నెం. 486/2023, గౌరవ ఛీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, ఏలూరు ద్వారా, అడ్వకేట్ కమీషనరుచే నిర్ణయించబడిన) **మార్చి, 2024 నెలలో నోటీసులు అడగళ్ళ సుభాషిణి,** డోర్ నెం. 6బి-8-26, నెరసువారివీధి, దక్షిణపు వీధి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఎ.పి.-534 001, మరియు **అడగళ్ళ శ్రీనివాసరావు** అనువారలకు పంపించియున్నారు. వారు ఆ నోటీసులు తీసుకోనందున ఈ ప్రకటనద్వారా తెలియజేయునది ఏమనగా ఈ ప్రకటన వెలువడిన తేదీనుండి 10 రోజులలోపు పైన తెలిపిన ఇన్వెంటరీ ఐటమ్స్ స్వాధీన పరచుకోవాలని, లేనిచో పైన ఉదహరించిన ఇన్వెంటరీ ఐటమ్స్‌ను విక్రయించి, నగదును జమ చేయటం జరుగునని తెలియజేయడమైనది.

ఆస్తి వివరాలు: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, నాన్ మునిసిపల్ ఏరియా, ఏలూరు టు పోనంగి రోడ్డు, వెంకటాపురం పంచాయతి, వంకినేని నరసింహారావు గ్రాండ్ సిటీ, బ్లాక్ నెం.3, ఫ్లాట్ నెం.48, దక్షిణపు వైపు ఉన్న ఆర్.సి.సి. భవనమునందు వున్న ఇన్వెంటరీ ఐటమ్స్.

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ వారి తరపున అడ్వకేట్, జి.బాబూజీ, 202, జె.కె.ఎస్. ఎస్టేట్, మేయర్ స్ట్రీట్, మారుతీనగర్, విజయవాడ-4.
సెల్ : 9440000700

ఏలూరు, తేది :25-10-2024

ప్రతి ఇంటికి ఫీవర్ సర్వే నిర్వహించాలి

విశాలాంధ్ర - గణపవరం: గ్రామంలో ప్రతి ఇంటికి ఫీవర్ సర్వే నిర్వహించాలని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సచివాలయాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పై ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించినట్టు పిహెచ్‌సి కమిటీ హెల్త్ ఆఫీసర్ జె. విల్సన్ బాబు తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేగా ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రతి ఇంటికి ఇరుపక్కల తడి లేకుండా పొడిగా ఉంచుకోవాలని దోమలు లేకుండా చూడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పివిఎన్ వల్లి, హెల్త్ అసిస్టెంట్ జి శ్రీను ,ఎం నల్లయ్య, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

చర్యలు

(1వ పేజీ తరువాయి)

శనివారం వట్లూరు, ఫైర్ స్టేషన్ సెంటర్, సిఆర్.రెడ్డి పబ్లిక్ స్కూల్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి హెల్మెట్ ధరించని వాహన చోదకులపై నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధించడం, హెల్మెట్ అందించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ మరణాలు సంభవించకుండా అవసరమైన ప్రాంతాల్లో లైటింగ్, స్పీడ్ బ్రేకర్లు, సైనేజ్ బోర్డులు, క్యాట్ ఐస్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన 33 బ్లాక్ స్పాట్స్ లో తీసుకోవల్సిన చర్యలపై పోలీస్, రవాణా, ఎన్ హెచ్ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఉప రవాణా కమిషనరు కెఎస్ఎంవి. కృష్ణారాజు, ఏలూరు ఆర్టిఓ అచ్యుతఅంబరీష్, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్ మోషే, ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్, డిఇఓ ఎస్.అబ్రహం, డిఎంహెచ్ఓ డా. ఎస్. శర్మిష్ట, పలువురు పంచాయతీరాజ్, జాతీయ రహదారి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దల కన్ను

(1వ పేజీ తరువాయి)

నీటి సదుపాయాన్ని కలిగించింది. ఈ నేపథ్యంలో మరోసారి రాష్ట్రంలోని ల్యాండ్ మాఫియా దృష్టి సిద్ధార్థ నగర్ భూములపై పడింది. ఈ భూముల్లో సాగులో ఉన్న గిరిజనులకు డబ్బులు యర చూపి ఈ అడవి బంజర్లను స్వాధీనం చేసుకునేందుకు కొందరు బడా బాబులు ప్రయత్నాలు ప్రారంభించారు. విజయవాడకు చెందిన కొందరు వ్యక్తులు స్థానికంగా అధికార పార్టీకి చెందిన చోటా నేతలను ఆసరాగా చేసుకుని అటవీ బంజ రుల్లో సాగులో ఉన్న గిరిజనుల నుంచి భూముల కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తు న్నట్లు సమాచారం. లక్షలు విలువ చేసే ఈ భూములను గిరిజనుల నుంచి చౌకగా పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఎకరా భూమికి మూడు లక్షలు గిరిజనులకు ముట్ట చెప్పేందుకు వారితో ఒప్పందం చేసుకొని ముందుగా అడ్వాన్స్ రూపంలో కొంత మొత్తాన్ని అందించినట్లు తెలుస్తోంది.

కొనుగోలు చేసిన అటవీ భూములకు ఫెన్సింగ్ వేసేందుకు ఫెన్సింగ్ రాళ్లను అటవీ భూముల వద్ద సిద్ధంగా ఉంచారు. ఈ కొనుగోలు అమ్మకాలను అటవీ బంజరులలో సాగులో ఉన్న కొందరు పేద గిరిజనులు వ్యతిరేకించడంతో తాజాగా సిపిఐ ఆధ్వర్యంలో అటవీ బంజర సాగుదారుల సమావేశాన్ని నిర్వహించి ఈ భూముల్లో కొనుగోలు అమ్మకాలు చేయరాదంటూ బ్యానర్ లను సైతం ఏర్పాటు చేశారు. పేదల సాగులో ఉన్న ఈ భూముల్లో కొనుగోలు అమ్మకాలు చేసి మోసపోవద్దని సీపీఐ నేతలు హెచ్చరిస్తున్నారు.

బెల్టుకు సిద్ధం

(1వ పేజీ తరువాయి)

పెరుగుతోంది. ఇప్పటికే గ్రామాలు, పట్టణాలలో మద్యం షాపులను దక్కించుకున్న వారి చుట్టూ పలువురు ప్రదక్షిణలు చేస్తున్నారు. మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకుని లక్షలు పోగొట్టుకున్న వారు బెల్ట్ షాపులు తమకు ఇవ్వాలని కోరుతున్నారు. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యధిక మందికి నిరాశే మిగిలింది.ప్రతి దుకాణానికి సుమారు 15 నుండి 30 వరకు దరఖాస్తులు పడగా ఒక్కరికే షాపు దక్కింది.

నిబంధనలకు నీళ్లు

దుకాణాలు ఏర్పాటు చేసి పట్టుమని పది రోజులు కాకుండానే నిబంధనలకు నీళ్లొదిలే శారు. ఇకపై పరిస్థితి ఎలా ఉంటుందో అనే చర్చకు తెర తీశారు. వాస్తవానికి మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి అమ్మకాలు మాత్రమే చేయాలి.పర్మిట్ రూములకు అనుమతులు లేవు.కానీ ఇప్పటికే మద్యం షాపులు పెట్టిన వాళ్ళు కొందరు సిట్టింగులు ఏర్పాటు చేసేశారు.పెద్ద ప్రాంగణాలు ఉండే షాపులను అద్దెకు తీసుకొని అక్కడే మందు కొట్టే వెసులుబాటు అనధికారికంగా కల్పిస్తున్నారు. అనధికార పనులకు అనువుగా ఉండటానికి గతంలో ఉన్న ప్రదేశాలను కూడా కొందరు లీజుకు తీసుకుంటున్నారు.గతంలోనే ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్న షాపులు కొన్ని ఖాళీగా ఉన్నాయి. వాటికి సిట్టింగ్ ఏర్పాటు చేసుకును అవకాశం లేకపోవడంతో అద్దెకు తీసుకోవడానికి ప్రస్తుత వ్యాపారులు వెనుకాడుతున్నారు.అద్దె ఎక్కువైనా షాపు కంటే ఖాళీ ప్రదేశం ఎక్కువగా ఉన్న చోటునే ఎంచుకుంటున్నారు.

నిబంధనల ఉల్లంఘన

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ మద్యం షాపుల నియమావళి 2024 లోని 24 నిబంధన ప్రకారం గుడికి, బడికి,30 పడకల పైబడిన ఆసుపత్రులకు 100 మీటర్ల లోపు,జాతీయ రాష్ట్ర రహదారులు 500 మీటర్ల లోపు మద్యం దుకాణాలు ఉండకూడదు. 20వేల లోపు జనాభా ఉన్న గ్రామాల విషయంలో దూరాన్ని 220 మీటర్లుగా పరిగణిస్తారు. హైవే లకు పక్కన కూడా మద్యం దుకాణాలు వెలుస్తున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హైవేల విషయంలో వెసులుబాటు ఉంది.దానిని చూపించి కార్పొరేషన్ పరిధి అవతల కూడా మద్యం దుకాణాలను హైవేల పక్కనే పెట్టేస్తున్నారు. ఈ నెల 22 తర్వాత షాపులను తనిఖీ చేసి నిబంధనలు పాటిస్తేనే రెండేళ్లకు లైసెన్స్ జారీ చేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు ఇకనుండి ఎంతవరకు నిబంధనలకు లోబడి విధులు నిర్వహించి బెల్ట్ షాపులను ఏ విధంగా నియంత్రిస్తారో వేచి చూడాల్సి ఉంది.

కొత్తపల్లి రంగాపురంలో ఎంపీ పర్యటన

విశాలాంధ్ర-లింగపాలెం: కొత్తపల్లి రంగాపురంలో ఎమ్మెల్యే పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం పర్యటించారు.కొత్తపల్లిలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఈయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈయన పర్యటనలో భాగంగా గ్రామస్తులు కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై ఎంపీ స్పందించారు. గ్రామంలో ఉన్న అటవీ భూముల వివాదం జరుగుతుందని దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎంపీకి తెలుపగా ఈయన అటవీ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు.ప్రజలకు ఇబ్బందులు కలుగ నివ్వొద్దని అధికారులను కోరారు.గ్రామానికి కమ్యూనిటీ హాల్, సిమెంటు రహదారులు, ఇతరత్రా అవసరాలకు సంబంధించి తన నిధుల నుంచి కొంత కేటాయిస్తానని అన్నారు. అనంతరం రంగాపురం సత్యనారాయణ స్వామి ఆలయా నికివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నందిగం సీతారాం తిలక్(బాబి), చాకుమూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

పత్తేపురంలో కోటి రూపాయలతో రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర - నిడమర్రు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయటం పై గ్రామీణ ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శుక్రవారం నిడమర్రు మండలం చిన నింద్రకొలను (పత్తేపురం) గ్రామంలో 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోయే పత్తేపురం నుండి తోకలపల్లి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకి శంకుస్థాపన చేశారు. ఎం జి ఎం ఆర్ జి ఇ ఎస్ నిధులతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఉంగుటూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీ రాణి, ఉన్నమట్ల సునీత తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే నిర్వాసితులకు న్యాయం

విశాలాంధ్ర - కుక్కునూరు : కూటమి ప్రభుత్వంతోనే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని తెదేపా కుక్కునూరు మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. కుక్కునూరు మండల కేంద్రంలో ఆయన నివాసం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. సర్వేల సాకుతో మండలంలోని పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. 2019 సర్వే ప్రకారం నిర్వాసితులకు ప్రకటించిన పరిహారం కూటమి ప్రభుత్వం చెల్లించేందుకు కసరత్తు చేస్తుందని అన్నారు. జాబితాలో కొందరి నిర్వాసితుల పేర్లు తప్పిపోయాయని అర్హులైన ప్రతి నిర్వాసితుడికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కోటగిరి సత్యనారా యణ, పుల్లు శ్రీను,మోహన్ రావు, చుంచు సత్యనారాయణ, నరేంద్రరాజు, బొల్లు కృష్ణ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబాలను ఆదుకుంటాం : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసులు కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబాలతో శుక్రవారం ఏలూరులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిషోర్ మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాధలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన రాయితీలను వీలైనంత త్వరగా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో మృతి చెందిన కుటుం బంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం ఇచ్చేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా భీమవరం సబ్ యూనిట్ లో పనిచేస్తున్న హెూం గార్డ్ (225) నాగేశ్వరరావు ఈ ఏడాది జనవరి 19వ తేదీన పదవి విరమణ పొందడంతో అతనికి రూ.5,31,080 లక్షల చెక్కును హెూంగార్డు సంక్షేమ నిధి నుండి ఎస్పీ కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, ఏవో బీవీఎస్ఆర్కే.నాయక్, ఆర్ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐ భాస్కర్ రావు, ఆఫీస్ సిబ్బంది మరియు ఏలూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శానం రమేష్ బాబు, అదనపు ఎస్పీ సిసి సాయి రామ్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

11 జిల్లాల్లో 8077 విద్యుత్తు వినియోగదారుల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర- ఉంగుటూరు : తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిజిఆర్ ఎఫ్/ ఏపీ ఈపిడిసిఎల్ ఆధ్వ ర్యంలో ఇప్పటివరకు 11 జిల్లాల పరిధిలో 8077 విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్క రించినట్లు

విశాఖపట్నం ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం చైర్మన్ బి . సత్యనారాయణ తెలిపారు. మండలంలోని చేబ్రోలు సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ సమస్యల పరిష్కార న్యాయస్థానం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత న్యాయమూర్తి చైర్మన్ బి.సత్యనారాయణ, న్యాయస్థానం సభ్యులు మశిల మణి, సభ్యులు బాబర్ విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో న్యాయస్థానం చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ 2024లో ఇప్పటివరకు 395 ఫిర్యాదులు అందగా 315 ఫిర్యాదులు పరిష్కరించా మన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కరించడం లో నిర్లక్ష్యంగా ఉన్న అధికారులు ఉద్యోగులకు 107 కేసుల్లో రూ. 14.26 లక్షల జరిమానా విధించామన్నారు. సదస్సులో ఎస్ఈ సాల్మాన్ రాజు, ఈఈ. కే.ఎం. అంబేద్కర్, డిప్యూటీ ఈఈ రామకృష్ణ, మండలంలోని ఏఈలు పాల్గొన్నారు.

విజయవంతంగా ఉపాధి గ్రామసభ

విశాలాంధ్ర - ఉండి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండి గ్రామ సభలో రూ.45 లక్షలు విలువ చేసే 64 పనులను ఆమోదించటం జరిగిందని ఉపాధి హామీ మండల టెక్నికల్ అసిస్టెంట్ ఒమేగా రాజు వెల్లడించారు. మండల కేంద్రమైన ఉండి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి గ్రామసభ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సభలో ఒమేగా రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తామన్నారు. వలసలు నిరోధించ దానికి ఉపాధి పనులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణా లను పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ ఉపాధి మేట్లు, ఉపాధి కూలీలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

రాయలం అభివృద్ధికి కృషి చేయాలి- కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: రాయలం అభివృద్ధికి సంబంధిత ఉద్యోగులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం భీమవరం మండలం రాయలం పంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తొలుత పంచాయతీలోని అన్ని గదులను పరిశీలించారు. పంచాయతీ భవనం కింది అంతస్తులో ఏర్పాటు చేసిన వెల్నెస్ సెంటర్ సిబ్బందితో మాట్లాడుతూ రోజుకు ఎంతమంది వైద్య సహాయం కోసం వస్తున్నారు, అవసరమైన మందులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అనంతరం రాయలం సచివాలయాల సిబ్బంది ఒక్కొక్కరితో మాట్లాడి వారు చేస్తున్న పని వివరాలను ఆరా తీశారు. ప్రత్యేక ఆధార్ సవరణ క్యాంపుల సమాచారాన్ని గ్రామ ప్రజ లకు చేరవేయడంలో అలసత్వం కనిపిస్తుం దని, భవిష్యత్తులో ఇటువంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామంలో ఎంత విస్తీర్ణం ఉంది, ఎన్ని ఎకరాలు

సాగు చేస్తున్నారు, పొలం పిలుస్తుంది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారా అని అగ్రికల్చర్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. రాయలంలో పంచాయతీ పరిధిలో రూ.1.48 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ పనులపై ఆరా తీశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాబడి, ఖర్చు వివరాల పట్టికను పరిశీలించి, పలు ఖర్చులపై ఆరా తీశారు. రాయలం పర్యటన సందర్భంలో డిపిఓ వి.అరుణ శ్రీ, ఎంపీడీవో ఎన్.మురళి గంగాధర్ రావు, పంచాయతీ సెక్రటరీ డి.ఎస్ పద్మాజీరావు, ఈవోపీఆర్డి జె.వి.నామేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

మార్చి నాటికి మరో వంద పడకల ఆసుపత్రి

– ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : 2025 మార్చి నాటికి మరో వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి రానున్నదని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2021 సంవత్స రంలో నాబార్డు నిధులు రూ.9,45,75,387 లతో పనులు చేపట్టామన్నారు. ఇప్పటివరకు రూ.5,41,96,564 పనులు జరిగా యన్నారు. మరో రూ.4,06,78,821లు విలువైన పనులు జరగవలసి ఉందన్నారు. ఈ పనులు వచ్చే ఏడాది మార్చి 31 తేదీ నాటికి పూర్తి చేయకపోతే లాప్స్ అయ్యే అవకాశం ఉందన్నారు. దీంతో ప్రభుత్వం కాంట్రాక్టర్ కు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. 2025 మార్చి 31వ తేదీ నాటికి పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్ ముందుకు వచ్చార న్నారు. రెండు నియోజకవర్గాల మధ్య ఏరియా ఆసుపత్రి ఉందన్నారు. దీంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని 2.13 లక్షల మంది జనాభాతో పాటు మరో రెండు లక్షల పైబడి ప్రజలు ఆసుపత్రి సేవలను వినియోగించుకుంటున్నారన్నారు. ఆసుపత్రి పూర్తి చేసేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఆర్ఎంవో తాతారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అటవీ బంజరు భూములు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - కామవరపుకోట : మండల పరిధిలోని తడికలపూడి ఆడమిల్లి కామవరపు కోట కొండగూడెం బంకినపల్లి తదితర రెవెన్యూ గ్రామ పరిధిలో పలువురు పేదలు భూములు ఆక్రమించి సుదీర్ఘకాలం సాగు చేసుకుంటు న్నారు. కామవరపుకోట కొండ గూడెం రత్నగిరి నగర్ ఆడమిల్లి సాగిపాడు తదితర గ్రామాల సమీపంలోని అటవీ భూములలో వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేసుకున్నారు. .అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన వన సంరక్షణ సమితుల నిర్వహణ విఫలమైంది. వన సంరక్షణ ద్వారా వన సంరక్షణ సమితి సభ్యు లకు ఏ విధమైన లబ్ధి చేకూరడం లేదు.కనుక అటవీ బంజర్లలోను ప్రభుత్వ బంజరులోనూ సుదీర్ఘ కాలం సాగు చేసుకుంటున్నటువంటి లబ్ధిదారు లకు కోనేరు రంగారావు భూ కమిషన్ చేసిన సిఫార్సులు మేరకు భూమిలేని నిరుపేదలకు ప్రతి కుటుంబానికి ఒక హెక్టారు భూమి పంపిణీ చేయాలని, వారికి భూమిపై యాజమాన్య హక్కు కల్పించాలని సిపిఐ డిమాండ్ చేసింది.

విద్యుత్ వృథా

అధికారులు పట్టించుకోరా!

విశాలాంధ్ర:- పెనుమంట్ర: గ్రామపంచాయ తీలో వీధి దీపాల నిర్వహణ గాలికి వదిలేసారు. నెగ్గిపూడి గ్రామపంచాయతీ పరిధిలో వనపల్లి సాయిబాబా కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాల్లో రాత్రి పగలు తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృథా అవుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతూ ఉండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృథా అవుతోంది. గ్రామపంచాయతీలో పట్టించు కునే వారే కరువయ్యారు. విద్యుత్ సరఫరా ఉన్నంతసేపు దీపాలు వెలుగుతూనే ఉంటున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ వారు, సచివాలయ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేడు తణుకులో యువజనోత్సవ పోటీలు

విశాలాంధ్ర -భీమవరం: జనవరి 12వ తేదీన నిర్వహించనున్న వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని యువతకు అనేక అంశాల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు సెట్ వెల్ సిఇఒ కె.యస్.ప్రభాకర రావు తెలిపారు. 26వ తేది శనివారం తణుకులోని ఎస్.కె.ఎస్.డి మహిళా కళాశాలలో సెలక్షన్స్ జరుగుతా యన్నారు. ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ, జానపద నృత్యం (గ్రూపు), జానపద గీతాలు (గ్రూపు), జానపద నృత్యం సోలో, జానపద గీతం సోలో, కవిత్వం, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, ఉపన్యాసం తదితర విభాగాల్లో పోటీలు ఉంటాయని, 15 నుండి 29 సవత్సరముల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనాలని, జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు పంపించ నున్నట్లు ఆయన తెలిపారు.

డంపింగ్ యార్డులో రీ సైక్లింగ్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర- నరసాపురం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో నరసాపురం డంపింగ్ యార్డు

సమస్యకు పరిష్కారం లభించిందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వశిష్ట గోదావరి తీరంలోని డంపింగ్ యార్డ్ నందు రీసైక్లింగ్ ప్లాంట్ నుగురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శాశ్వత సమస్యకు పరిష్కారం లభించిందని పట్టణంలో సేకరించిన చెత్తను రీసైక్లింగ్ ద్వారా ఎరువుగా మార్చడంతో పాటు గోదావరి తీర ప్రాంతం ను శుభ్రం చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బర్రె శ్రీ వెంకటరమణ, కమిషనర్ అంజయ్య, టీడీపీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు,మున్సిపల్ కౌన్సిలర్ లు అధికారులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర - వేలేరుపాడు : పోలవరం ప్రాజెక్టు వలన నష్టపోతున్న కుటుంబాలకు అండగా ఉంటామని జనసేన మండల

అధ్యక్షులు గణేశు ల ఆదినారాయణ అన్నారు. ఆ పార్టీ వేలేరుపాడు కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి పోలవరం నిర్వాసితుల సమస్యలు తెలియజేశామన్నారు ప్రతి నిర్వాసిత కుటుంబానికి అండగా ఉంటామని ఎవరు ఆందో ళన పడవద్దన్నారు. కమిషనర్ను కూడా కలిసి ఇక్కడి పరిస్థితులు తెలియజేస్తా మన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు మేచినేని సంజయ్, కొవ్వాల క్రాంతి కుమార్, దేవిరెడ్డి సుధాకర్, భాను, శివరాం, కళ్యాణ్, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KALIDINDI SATYA NAGA RAJESWARI (New Name), W/O SIVA RAMA RAJU, Previously Called KALIDINDI NAGA SATYA RAJESWARI (Old Name), Resident of D.No.5-133, Dandu Vari Veedhi, Polamuru Village, Penumantra Mandal, W.G.Dt., AndhraPradesh, Pin:534238. I have changed my name from KALIDINDI NAGA SATYA RAJESWARI (Old Name) To KALIDINDI SATYA NAGA RAJESWARI (New Name) for all practical purposes.

CHANGE OF NAME

I, GOTTUMUKKALA SRI BALA (New Name), W/O VEGESNA PANDU RANGA RAJU, Previously Called VEGESNA SRI BALA (Old Name), Resident of D.No:27-17-85/22, ASR Nagar, Bhimavaram-2, Bhimavaram Mandal, W.G.Dt., Andhra Pradesh, Pin:534202. I have changed my name from VEGESNA SRI BALA (Old Name) To GOTTUMUKKALA SRI BALA (New Name) for all practical purposes. Cell No:9963328900

పారిశుద్ధ్య కార్మికులకు చిరు సత్కారం

విశాలాంధ్ర-నరసాపురం : విజయవాడలోని వరద బాధితులకు సేవలందించిన నరసాపురం పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చిరు సత్కారం చేశారు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద సమయాలలో నరసాపురం నుంచి విజయవాడ వెళ్లి కొన్ని రోజులపాటు విశిష్ట సేవలు అందించిన 40 మంది పారిశుద్ధ్య కార్మి కుల సేవలను ఎమ్మెల్యే అభినందించారు. విజయవాడ కార్పొరేషన్ నుంచి వచ్చిన నూతన వస్త్రాలను ఎమ్మెల్యే పారిశు ద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి వెంకటరమణ జయరాజు, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని,టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, కోటిపల్లి సురేష్, మున్సిపల్ కౌన్సిలర్స్,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లలితకు ఏఎన్ఆర్ అవార్డు

విశాలాంధ్ర-ఏలూరు: గరికపాటి ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో ఏలూరుకు చెందిన విద్యావేత్త,సంగీత విద్వ న్ మణి,సామాజిక సేవకురాలు గుడిపాటి లలితకు ఏఎన్ఆర్ అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు గరికపాటి కాళిదాసు తెలిపారు. స్థానిక రామకృష్ణాపురంలోని సాహిత్య మండలి ప్రాంగణంలో ఈనెల 27న అవార్డు ప్రదానం కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సినీ గ్రంథ రచయిత, నంది అవార్డు గ్రహీత ఎస్.వి.రామారావు, నృత్య దర్శకులు , కళా రత్న కె.వి సత్యనారాయణ , పుర ప్రముఖులు గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు, డాక్టర్ రెడీ సరస్వతి, డాక్టర్ పి సుబ్బలక్ష్మి, మహమ్మద్ ఖాజావలి, హేలాపురి కళాకారుల సంఘం అధ్యక్షులు పెదపాటి రామకృష్ణ తదితరులు పాల్గొంటారని కాళిదాసు తెలిపారు.

భూ సమస్యకు చక్కటి పరిష్కార వేదిక రీ సర్వే

విశాలాంధ్ర - పాలకోడేరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ సర్వే గ్రామ సభ శుక్రవారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో ఉదయం 10:30 గంటల నుంచి సాయంకాలం వరకు జరిగింది. సభకు మండల తహసీల్దారు నడుంపల్లి భారతి విజయలక్ష్మి విచ్చేసి భూమికి సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే రీ సర్వే ద్వారా చక్కటి పరిష్కార మార్గాన్ని పొంద వచ్చు అన్నారు. అనంతరం గ్రామస్తులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అర్జీల రూపంలో తెలియజేయమనగా సుమారు 24 అర్జీలను ఈ సభ ద్వారా అందినట్టు ఆమె తెలియ జేశారు. డిప్యూటీ తహసిల్దారు సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ తమకు అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తగిన పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కె రాఘవ మూర్తి, వీఆర్వో ఎ. కృష్ణంరాజు, గ్రామ సర్వేయర్ కె..సింహాద్రి కాశి, సచివాలయ సెక్రెటరీ లక్ష్మీ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేదుకు ఎల్ఎస్ఎం కృషి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రజా దాహార్తిని తీర్చడానికి ఎల్. ఎస్ .ఎం. సంస్థ అహర్నిశలు కృషి చేస్తుందని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. పరింపూడి గ్రామపంచాయతీ పరిధి బ్రాహ్మల కాలనీ వద్ద ఎల్. ఎస్. ఎం. సంస్థ ద్వారా మూడు లక్షల రూపాయలతో నూత నంగా నిర్మించిన మంచినీటి బోరు, ట్యాంకులను సంస్థ అధ్యక్షులు ఎం. దేవసహాయం, ప్రేమ కుమారి ప్రారంభించారు. ఎల్. ఎస్ .ఎం. సంస్థ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవాలలో భాగంగా మంచినీటి ట్యాంకులను ప్రారంభించి, కాలనీవాసులకు మామిడి మొక్కలు, జామ మొక్కలు, రగ్గులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య యూత్ అధ్యక్షులు గంగిరెడ్ల సతీష్ కుమార్, ముప్పిడి చిన్నబాబు, చెప్పుల మధుబాబు, రాచూరి. మదన్. ఎల్ ఎస్ ఎం సంస్థ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు పింగళి పేరుపై హర్షం

విశాలాంధ్ర -భీమవరం: జాతీయ పతాక నిర్మాత స్వాతంత్ర్య సమర యోధులు పింగళి వెంకయ్య పేరును మచిలీపట్నం వైద్య కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. వెంకట్రామ థియేటర్ హాల్లో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో హర్షం ప్రకటిస్తూ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భీమవరం యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు చిలుకూరి నరసింహరాజు మాట్లాడుతూ దేశభక్తులైన పింగళి వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ జెండా ప్రపంచ దేశాలు గుర్తించాయని, అటువంటి మహనీయుని పేరిట మచిలీపట్నంలో నిర్మించే వైద్య కళాశాలకు నామకరణం చేయడం భారత జాతికే గర్వకారణ మని అన్నారు. నిర్వాహ కులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భావితరాల్లో మన జాతి చరిత్రలో త్యాగాలు చేసిన మహనీయుల పేర్లు ఈ విధంగా నూతన నిర్మాణాలకు పెట్టడం ద్వారా వారి త్యాగాలు తెలుస్తాయన్నారు. పింగళి వెంకయ్య పేరును మచిలీపట్నం వైద్య కళాశాలకు పెట్టడం అభినందనీయమని అన్నారు. వైద్య శాస్త్ర నిపుణులు డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు పేరును మంగళగిరిలో ఎయిమ్స్ ఆసుపత్రికి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో కేజీఆర్ఎల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వి.సత్యనారాయణ, మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బోండా రాంబాబు, పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు, సరిపిడకల రామారావు, గన్నా బత్తుల శ్రీనివాస్, వడుపు గోపి, పులపర్తి శ్రీనివాస్, ఏం సుభద్ర పాల్గొన్నారు.

ముగిసిన ఆధార్ స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలంలో ఈనెల 22వతేదీ నుంచి మండల వ్యాప్తంగా నిర్వహించిన ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంపులు శుక్రవారంతో ముగిసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. రెడ్డయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ క్యాంపునకు ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చిందన్నారు. ఇదివరకు వచ్చిన ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నట్లయితే సరిచేసు కునేందుకు చక్కగా ఉపయోగపడిందన్నారు. క్యాంపు నిర్వహించడంలో సహకరించిన అధికారులందరికీ అభినందనలు తెలియజేశారు.

RBL BANK apno ka bank

అర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: 1వ లేన్, షాపురి, కొల్హాపూర్-416001

బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం.2-43, ఆర్.ఎస్.నెం. 117/14, మెయిన్ రోడ్, పేరావరం గ్రామం, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533235, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (SARFAESI చట్టం, 2002 క్రింద)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్‌సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("సర్ఫేసి చట్టం") క్రింద బ్యాంకుకు చార్జ్‌చేయబడిన స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారులు& తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ (""సెక్యూర్డ్ క్రెడిటర్ / బ్యాంక్"")కు (సేకవరణలో "ఆస్తి" గా పేర్కొనబడుతుంది) తనఖాపెట్టిన/చార్జ్‌చేయబడినది, ఇందు దిగువ వివరించినట్లుగా రూల్స్‌తో చదువబడే సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద బ్యాంకు యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనపరుకోవడలం జరిగింది, రూల్స్ యొక్క రూల్సు 8&9 క్రింద ఇందు దిగువ వివరించినట్లు బ్యాంకుకు బకాయిలు ప్లస్ వడ్డీని రికవరీచేయుట కొరకు దిగువ ఇ-వేలం షెడ్యూలు ప్రకారం బిడ్స్ ఆహ్వానించి, **02.05.2024**న ""ఎక్కడ ఎలా ఉన్నది మరియు **"అక్కడ అలాగే మరియు రికోర్స్ లేకుండా"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

పార్టీలు, బాకీపడిన మొత్తం మరియు ఆస్తికి సంబంధించిన సంక్షిప్త వివరణ

క్ర. సం.	రుణగ్రహీత & హామీదారు(ల) పేరు	ఆస్తుల వివరాలు & తాకట్టుదారు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం/ సర్ఫేసి చట్టం క్రింద డిమాండ్ & స్వాధీనతా నోటీసు తేది	తనిఖీచేయు తేది & సమయం	రిజర్వు ధర / ఇయండి / బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేదీ/ సమయం	పత్రాలతో పాటుగా బిడ్ల స్వీకరణకు చివరి తేది	అధీకృత అధికారి పేరు/ ఫోన్ నెం./ ఇమెయిల్ ఐడి:
1 2 3	1 **పురింకల శారద భర్త లేట్ పురింకల నాగభూషణం (రుణగ్రహీత/తాకట్టుదారు)** 2-2, పురింకల వారి, వెంకటాద్రి అప్పారావు పురం, ఉంగుటూరు, పశ్చిమ విప్పర్రు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534165 2 **పుర్రింకల వివి శారద సత్య వరప్రసాద్ తండ్రి ఉర్రింకల నాగభూషణం (సహ-రుణగ్రహీత)** 2-4, మెయిన్ రోడ్, ఉంగుటూరు, వెంకటాద్రిఅప్పారావు పురం కాకర్లమూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534165 3 **పురింకల వెంకట్రావు తండ్రి పురింకల రామారావు, (హామీదారు)** 2-5, మెయిన్ రోడ్, వెంకటాద్రిఅప్పారావు పురం, ఉంగుటూరు, పశ్చిమ విప్పర్రు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ -534165	పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, పెంటపాడు సబ్-రిజిస్ట్రీ, వెంకటాద్రి అప్పారావుపురం (వి.ఏ.పురం) గ్రామం, ఆర్‌సిసి భవనంతో ఆర్.ఎస్.నెం.109/2లోని 315.5 చ.గ.ల విస్తీర్ణపు పాత డోర్ నెం:2-2, కొత్త డోర్ నెం.2-57 కలిగిన స్థిరాస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: పురింకాల సోమేశ్వరరావుకు చెందిన సైటు-71.0 అ.లు, పడమర: పంటబోధే 71.0 అ.లు, ఉత్తరం: పుర్రింకల వీర వెంకట సత్యవరప్రసాద్‌కు చెందిన సైటు-40.0 అ.లు, దక్షిణం: జిల్లా పరిషత్ రోడ్ 40.0 అ.లు	18.10.2023 నాటికి **రూ.19,55,926/-** (రూపాయలు పందొమ్మిది లక్షల యాభైఐదువేల తొమ్మిది వందల ఇరవైఆరు మాత్రమే) **డిమాండ్ నోటీసు తేది:** 18.10.2023 **స్వాధీనతా నోటీసు తేది:** 02.05.2024	**07.11.2024** న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.30 గం॥ల మధ్య	**రిజర్వు ధర: 13,50,000.00** (రూపాయలు పదమూడు లక్షల యాభైవేలు మాత్రమే) ఈఎండి: రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల మొత్తం: **రూ.50,000** (రూపాయలు యాభై వేలు మాత్రమే)	**13.11.2024 02:30 p.m to 03:30 p.m**	**12.11.2024** న లేదా అలోగా సా. 5.00 గం.ల వరకు	ఆనంద్ పాండే / 08657504967/ Anand.Pandey@rblbank.com

నియమ & నిబంధనలు :

(1) వేలం అమ్మకం అనునది ఇ-వేలం పోర్టల్ ద్వారా నిర్వహించబడును. ఆసక్తిగల బిడ్డరుదారులను కోరడమేమనగా ఇ-వేలంలో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలుచేయుటకు ముందు వెబ్‌సైట్: https://www.bankeauctions.com & https:// www.rblbank.com/pdf-pages/news పై లభించు వేలం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అనుసరించాలి.

(2) బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తి మరియు స్పెసిఫికేషన్‌ను పరిశీలించడం మరియు సంతృప్తి చెందడం బిడ్డరుదారుల బాధ్యత.

(3) ఆసక్తిగల బిడ్డర్లు తమఈఎండి వివరాలు మరియు పత్రాలను వెబ్ పోర్టల్: https://www.bankeauctions.com ద్వారా సమర్పించాలి. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ద్వారా (https://www.bankeauctions తో పేరు నమోదు చేసుకోవడం ద్వారా యూజర్ ఐడి &పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవచ్చు. ధరావత్తును డిడి రూపంలో ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.2-43, ఆర్.ఎస్.నెం.117/14, మెయిన్ రోడ్, పేరవరం గ్రామం, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా-533235 ఆంధ్రప్రదేశ్, ఇండియా వద్ద **12.11.2024**న లేదా ఆలోగా సా.5.00గం.లకు లోపు డిడి ద్వారా చెల్లించాలి.

(4) ఆసక్తిగల బిడ్డరుదారులు **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్. లిమిటెడ్** నుండి ఇ-వేలంపై మద్దతు/ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చు. సంప్రదించు నెం: 7291981124/25/26. సంప్రదింపు వ్యక్తి శ్రీ. భావిక్ పాండ్య, మొబైల్ నెం.08866682937, ఇ-మెయిల్-ఐడి: Maharashtra@c1india.com మరియు ఆస్తికి సంబంధించి ఏదైనా సందేహం కోసం, వారు **శ్రీ.ఆనంద్ పాండే, అధీకృత అధికారి (మొబ్ నెం.08657504967, ఇమెయిల్:** Anand.pandey@rblbank.com) వారిని సంప్రదించవచ్చు.

(5) బ్యాంకు యొక్క అధీకృత అధికారి ఏదైనా లేదా అన్ని బిడ్‌లను అంగీకరించే లేదా తిరస్కరించే & /లేదా ఏ సమయంలోనైనా ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడానికి/రద్దుచేయు హక్కును కలిగి ఉంటారు మరియు ఈ విషయంలో అతని నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉంటుంది.

(6) ఆస్తి రిజర్వ్ ధర కంటే తక్కువ అమ్మబడదు.

(7) బిడ్ విజయవంతం కానట్లయితే, వడ్డీ లేకుండా 02 పని దినాల తర్వాత మాత్రమే ఈఎండి తిరిగి చెల్లించబడుతుంది.

(8) చెల్లింపు సమయం మరియు విధానం:

ఎ) ఆఫర్‌ను అంగీకరించిన అదే రోజున లేదా మరుసటి పని రోజు కంటే తర్వాత కాకుండా బ్యాంక్ ఆఫర్‌ను అంగీకరించిన తర్వాత సేల్ మొత్తంలో 10% ధరావత్తుతో సహా 25% చెల్లింపు.

బి) బ్యాంక్ ద్వారా విక్రయం నిర్ధారించబడిన 15 రోజులలోపు మిగతా చెల్లించాలి

సి) చెల్లింపు డీఫాల్ట్ అయినట్లయితే, సర్ఫేసి చట్టం, 2002 మరియు సర్ఫేసి నిబంధనల ప్రకారం, చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది.

(9) పై విక్రయం బ్యాంక్ తుది ఆమోదానికి లోబడి ఉంటుంది.

(10) సంబంధిత డిపార్ట్‌మెంట్‌లు/కార్యాలయాల నుండి సేల్స్/ఆస్తి పన్ను, విద్యుత్ బకాయిలు మరియు సొసైటీ బకాయిలు వంటి చట్టబద్ధమైన మరియు ఇతర బకాయిలను ధృవీకరించాల్సిందిగా/నిర్ధారించవలసిందిగా ఆసక్తిగల పార్టీలను అభ్యర్థించారు. పై బకాయిల చెల్లింపుకు బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు.

(11) పైన పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులకు సంబంధించిన వివరాలు దిగువ సంతకందారు వారి సమాచారానికి తెలియజేయబడ్డాయి, అయితే వారు పేర్కొన్న వివరాలలో ఏదైనా పొరపాటుకు, తప్పుకు బాధ్యత వహించరు. నిర్దిష్ట కొనుగోలుదారులు, టెండర్లను సమర్పించే ముందు సెక్యూర్డు ఆస్తులకు సంబంధించి ఈ వివరాలను మరియు ఇతర వివరాలను వారి స్వంత ఆసక్తితో తనిఖీ చేసి ధృవీకరించవలసిందిగా అభ్యర్థించారు.

(12) ఈ ప్రకటనలో మరియు నిర్దేశిత టెండర్ ఫారమ్‌లో పొందుపరచబడిన నిబంధనలు మరియు షరతులకు విక్రయం ఖచ్చితంగా కట్టుబడి ఉంటుంది.

(13) బిడ్డరుదారులు/టెండర్‌దారులు/ఆఫర్‌దారులు తమ తదుపరి ఆఫర్‌లను రూ.50,000/- (రూపాయలు యాభైవేలు మాత్రమే) మల్టీపుల్స్ లో పెంచుకోవచ్చును.

(14) విజయవంతమైన బిడ్డరుదారు/ ఆఫర్‌దారు చట్టం ప్రకారం వర్తించే విధంగా రిజిష్టర్డు సేల్ సర్టిఫికేట్ పొందడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మరియు యాదృచ్ఛిక ఖర్చులు అన్నీ భరించాలి.

(15) అధీకృత అధికారికి ఎటువంటి కారణం చూపకుండానే బిడ్‌ని అంగీకరించు లేదా తిరస్కరించు లేదా టెండర్‌ను వాయిదావేయు/మార్పుచేయు/రద్దు చేయు మరియు ఈ విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా సవరించడానికి సంపూర్ణ హక్కును కలిగి ఉంటారు.

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన

ఇ-వేలం తేది ముందుగా లావాదేవీల పత్రాల ప్రకారం బకాయి మొత్తం దానిపై తదుపరి వడ్డీ మరియు పెనాల్ మరియు ఇతర వడ్డీతోపాటుగా చెల్లించమని రుణగ్రహీత, హామీదారులు మరియు తాకట్టుదారులను కోరుతున్నారు, విఫలం చెందినచో బకాయిల రికవరీ కొరకు ఆస్తి విక్రయించబడును/వేలం వేయబడును.

సం/-

తేది: 26-10-2024

ప్రదేశం: పశ్చిమ గోదావరి

అధీకృత అధికారి

అర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్

గృహ నిర్మాణ లబ్ధిదారులకు స్త్రీ నిధి రుణాలు

విశాలాంధ్ర - పెదపూడి : పెదపూడి మండలం గొల్లలమామిడాడ లే అవుట్ -1లో ఆర్‌సి ఇళ్లు నిర్మాణంలో ఉన్న లబ్ధిదారులతో ఇంచార్జ్ ఎంపిడివో, విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. శుక్రవారం పునాదుల లెవెల్ నుంచి స్లాబ్ ఎత్తు వరకు ఇళ్లు నిర్మాణం చేపట్టాలని అందుకుగాను స్త్రీ నిధి, బ్యాంకు ద్వారా రుణాలు ఏర్పాటు చేయడానికి సంసి ద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాల పరిధిలో నిర్మా ణాలు పూర్తి చేయాలని గృహ నిర్మాణ లబ్ధిదారులకు అధి కారులు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ స్వామి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సత్యనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

రీసర్వే గ్రామ సభలో 26 అర్జీలు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలం మామిళ్ళ దొడ్డి గ్రామంలో జరిగిన రీసర్వే గ్రామసభలో శుక్రవారం 26 అర్జీలు వచ్చాయని సామర్లకోట తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గ్రామ సభలో భూ యజమానులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని రీసర్వే అనంతరం సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. తహసీల్దార్ చంద్రశేఖర్ సమస్యలపై వివరంగా చర్చించి పరిష్కారాలను సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ వై శ్రీనివాస్, మండల సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

భవ్యశ్రీకి నగదు ప్రోత్సాహకం

విశాలాంధ్ర - సామర్లకోట : స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని కే భవ్యశ్రీ అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని 'సేవ్ గర్ల్ చైల్డ్' పై జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో జిల్లా ప్రథమ స్థానం సాధించి జిల్లా కలెక్టర్ ఏస్ షన్మోహన్ చేతుల మీదుగా రూ.5వేల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, మెమెంటోతో అభినందనలు పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ తెలిపారు. జిల్లా స్థాయి గుర్తింపు రావడం పట్ల విద్యార్థినీ భవ్యశ్రీను డివైఈఓ. కెవివి సత్యనారాయణ, ఎంయిఓలు వై శివ రామ కృష్ణయ్య, పి పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య, ఎస్ఎంసి చైర్మన్ ఏ చక్రధర్, హెచ్ఎం సాయి రామకృష్ణ, క్లాస్ టీచర్ జి గోవిందు ఉపాధ్యాయులు అభినందించారు.

సీఎం సహాయనిధి అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామానికి చెందిన ముంగర వెంకటలక్ష్మి అనారోగ్య కారణంగా మిర్యాలగూడ వైద్యశాలలో చికిత్స పొందుతూ వైద్య చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. వెంకటలక్ష్మి పరిస్థితిని ఎన్నికల ముందే టీడీపీ నాయకులు పెన్మెత్స సుబ్బరాజు బొల్లిన విజయ భాస్కర్ గద్దె శ్రీనివాసరావు తదితరులు ఎంఎల్ఏ మద్దిపాటి దృష్టికి తీసుకురాగా ఆయన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అక్షరాలా అరవైఆరువేల మూడువందల పది రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేయించి బాధిత కుటుంబానికి మద్దిపాటి అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ముంగర కృష్ణబాబు యర్నగూడెం మత్స్యకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముంగర అయ్యన్న గణుసుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

కార్మికుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం: వనమాడి

విశాలాంధ్ర - కాకినాడ : కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం శాసనసభ్యులు ఇంటివద్ద శ్రీ వినాయక డీప్ వాటర్ పోర్ట్ కార్మిక సభ్యులకు కొండబాబు చేతుల మీదుగా వినాయక డీప్ వాటర్ పోర్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఓలేటి పాండురంగుడు, సెక్రటరీ బలసాడ శ్రీను సమక్షంలో డ్యూటీ, బోనస్ సొమ్ములను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ 2019లో ఎన్నికల్లో వినాయక డీప్ వాటర్ పోర్ట్ వర్కర్స్ సభ్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చారని నెపంతో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి వినాయక కార్మిక సభ్యులను అనేక ఇబ్బందులు గురి చేయడం జరిగిందని, రాజకీయ కక్షతో కార్మిక సభ్యులకు అందవలసిన వేతనం బోనస్‌లను నిలిపివేశారని, నేడు కూటమి ప్రభుత్వంలో శ్రీ వినాయక డీప్ వాటర్ పోర్ట్ యూనియన్ గత పాలకులు రాజకీయ కక్ష సాధింపు చర్యలో నిలిపివేసిన వేతనం, బోనస్‌లను నేడు 29 సభ్యులకు సుమారు రూ.8,050ల చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. గత వైసీపీ పాలనలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఇళ్లనుకూల్చడం జరిగిందని, గత ప్రభుత్వం చేపట్టిన కక్ష సాధింపులో కాకినాడ నగర ప్రజలు, వ్యాపార వర్గాలు కార్మికులు అనేక విధాలుగా ఇబ్బందులకు గురయ్యారని, నేడు కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు కార్మికులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక డీప్ వాటర్ పోర్ట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఓలేటి పాండురంగుడు, బలసాడి శ్రీను, పాలేపు ధర్మారావు, చిన్నబ్బాయి, ఈశ్వరరావు, తాతీలు, తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల ఆత్మహత్యపై విచారణ జరపాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని చెముడులంక శిరిడిసాయి విద్యానికేతన్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని చెక్కపల్లి వెన్నెల(15) ఆత్మహత్య ఘటనపై న్యాయమైన విచారణ జరపాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు శుక్రవారం పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించి నిరసనలు తెలియజేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో పాఠశాల నడుపుతున్నారని జిల్లా ఉన్నతాధికారులకు బాలిక ఫిర్యాదు చేయడంతో పాఠశాల యాజమాన్యం వేధించిన కారణంగా విద్యార్థి వెన్నెల ఆత్మహత్య చేసుకుందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా యాజమాన్యంతో కుమ్మక్కై మౌనం పాటిస్తున్నారన్నారు. దీనిపై న్యాయమైన సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్యగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ వెంకట్, కొత్తపేట నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శి సురేష్, సందీప్, కమిటీ నాయకులు శ్రీరామచంద్ర, కుమార్, శ్యామ్, మండపేట నియోజకవర్గ కన్వీనర్ భాను కార్తిక్, అమలాపురం నియోజకవర్గ కన్వీనర్ సతీశ్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

నెయ్యి తయారీ కేంద్రాలపై దాడులు

విశాలాంధ్ర - పిఠాపురం : రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న జంతువుల కొవ్వు నుండి నెయ్యి రూపంలో తయారు చేసి పవిత్రమైన హిందూ దేవాలయ ప్రసాదాలలో కలుపుతున్నారని హిందూ సంఘాలు ఓ పక్కన రోడ్డెక్కిన నిరసన తెలుపుతుంటే, మరో కోణానికి పిఠాపురంలో తెరతీసింది. కాకినాడ జిల్లా పిఠాపురం పద్మావతి నగర్ రోడ్ నెంబర్ 2లో బందారు ఫణి ప్రసాద్ నివాస గృహంలో సుమారు 300 కేజీలు జంతు కొవ్వు మిశ్రమాన్ని మున్సిపల్ కమిషనర్ తన సిబ్బందితో గుర్తించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం ప్రకారం ఫణి కుమార్ ఇంటిపై దాడి చేశామని వారు ఎటువంటి లైసెన్సులు లేకుండా దీపారాధన కొరకు ఈ జంతు కొవ్వు మిశ్రమాన్ని ఉపయోగిస్తామని తెలిపారని, అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ జంతు కొవ్వు మిశ్రమాన్ని తాము నాశనం చేస్తామని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మీడియాకు తెలిపారు. అదేవిధంగా విశ్వహిందూ బజరంగ్దళ్ నాయకులు వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ పవిత్రమైన మహా పుణ్యక్షేత్రం పిఠాపురంలో హిందువుల పవిత్రంగా భావించే గోవు కళేబరాల నుంచి కొవ్వును తీసి దానిని హిందూ దేవాలయాలలో దీపారాధనకు ఉపయోగిస్తామని తెలపడం చాలా బాధాకరమన్నారు.

ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి: రవి కుమార్

విశాలాంధ్ర, కడియం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు గడచిన ఐదు సంవత్సరాలలో ఎప్పుడూ నష్టపోని విధంగా నష్టాలు చవిచూశారు. ప్రధానంగా రివర్స్ పీఆర్సీ ఉద్యోగికి సంబంధించిన పెండింగ్ బిల్లుల విషయమై ఉద్యోగ నాయకులు, స్వయంగా ఉద్యోగులు అడిగిన సందర్భాలలో వారి మీద కక్ష సాధింపులు జరిగాయి. ఇప్పటికింకా పెండింగ్ బిల్లులు చెల్లింపులు జరగలేదు. ఏపీ జీఎల్ఐ మెచ్యూరిటీకి సంబంధించిన పాలసీల క్లైములు అగమ్యగోచరంగా ఉన్నాయి. అవసరార్థం ఉద్యోగి దాచుకున్న జీపిఎఫ్ అడ్వాన్సులు, పార్ట్ ఫైనల్ బిల్లుల చెల్లింపు ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి. ఉద్యోగుల పక్షపాతిగా ఉన్న ప్రస్తుత ప్రభుత్వంలో నైనా పేరుకుపోయిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని, అలాగే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించి 12 వ వేతన సవరణ విషయంలో చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పులిదిండి రవికుమార్ పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ముఖ ఆధారిత హాజరును స్వాగతిస్తున్నామని, కానీ కొన్ని ప్రాంతాలలో ఇంటర్నెట్, సిగ్నల్స్ ఇబ్బందులు ఉన్నా యన్నారు. అత్యవసర, ప్రమాదకరంగా ఉన్న కేసులు వచ్చిన కొన్ని సందర్భాలలో ఎక్కువ సమయం విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని కొంత సమయం ఉద్యోగులకు ఇన్ కమింగ్ గ్రేస్ పీరియడ్ ఇవ్వాలని కోరారు. ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. సంఘం తరపున ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి రెప్రజెంటేషన్ ఇచ్చేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

మహిళా ఆర్థికాభివృద్ధికి మెప్మా కృషి

విశాలాంధ్ర - నిడదవోలు : మహిళా స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన చేతి ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదమవుతారని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కృష్ణవేణి అన్నారు. నిడదవోలు మెప్మా ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను స్థానిక సంత మార్కెట్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో పట్టణంలోని అనేక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను మున్సిపల్‌చైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కృష్ణవేణిలు సందర్శించి డ్వాక్రా మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను తిలకించి కొన్ని ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆయా కుటుంబాలతోపాటు, దేశాభివృద్ధి సాధ్యపడుతుం దన్నారు. టీ మిషన్ మేనేజర్ ఏ, జ్యోతి,కమ్యూనిటీ ఆర్గనైజర్ లు వెంకటలక్ష్మి, సింధుమాధవి , ఆర్పీ లు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఆలమూరు : పాఠశాలకు వెళ్లిన ఓ బాలిక అదృశ్యమైన సంఘటన ఆలమూరు మండలంలోని చెముడులంక గ్రామంలో చోటు చేసుకున్నట్లు స్థానిక ఎస్సై ఎం అశోక్ తెలిపారు. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కొంచాడ హాసిని(16) రోజులాగే శుక్రవారం ఉదయం ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లి కనిపించకుండా పోయింది. కూతురి ఆచూకీ లభ్యం కాకపోవడంతో తండ్రి కొంచాడ రాజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యం షాపు తొలగించాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : జనావాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటును నిరసిస్తూ మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 12వ వార్డు ప్రజలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఏలేశ్వరం 12వ వార్డులో అధికార పార్టీ నాయకులు అండదండలతో మద్యం దుకాణం తెరవడానికి ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో మద్యం దుకాణాలు ఊరి చివర ఉండేవని, ఇప్పుడు ప్రభుత్వాలు మద్యం ఆదాయం వనరుగా చేస్తూ విచ్చలవిడిగా నివాసాల మధ్యలో ఏర్పాటు చేయడానికి అనుమతులు ఇస్తున్నారని అన్నారు. మద్యం దుకాణం ఏర్పాటుతో ఆ ప్రాంత మహిళలకు ఇబ్బందిగా మారుతుందన్నారు. వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే సింహాచలం, స్థానికులు జామి ఆదినారాయణ, బ్రహ్మం, అమ్మిరాజు, జామి ధనలక్ష్మి, సిరిపరపు కుమారి, ఇందిరపు కృపావతి, సుబ్బలక్ష్మి, అమ్మాజీ, గోవిందమ్మ, గంగారత్నం పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా చెన్నారావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా దేవరపల్లి చెన్నారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడిగా, తదుపరి అన్నవరం సత్యవతీదేవి మహిళా డిగ్రీ కళాశాల లోను పనిచేశారు. అనంతరం ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తూ ఇక్కడకు పదోన్నతి బదిలీ పై వచ్చారు. చెన్నారావు 16 సంవత్సరములు సర్వీస్‌తో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

అఖిలభారత పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - జగ్గంపేట : 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమ పోస్టర్‌ను టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఆవిష్కరిం చారు. జగ్గంపేట పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె తాతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న పశువులను గుర్తించడానికి ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు పశుగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. పశువుల విషయ సేకరణ కోసం అధికారులు ఇళ్లకు వస్తారని, వారికి మీ పశువుల సమగ్ర సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, గండేపల్లి పశు వైద్యశాల డాక్టర్ ఏ సుప్రియ, మురారి పశు వైద్యశాల డాక్టర్ ప్రగడ శ్రీనివాస్, నాయకంపల్లి పశు వైద్యశాల డాక్టర్ మండపాక శ్యాం ప్రసాద్, కాట్రావులపల్లి పశు వైద్యశాల డాక్టర్ సిహెచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నెలకు న్యాయం చేయాలని ర్యాలీ

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని మడికి శివారు చిలకలపాడుకు చెందిన చెక్కపల్లి బాబీ ద్వితీయ కుమార్తె వెన్నల ఆత్మహత్యపై తండ్రి ఆవేదన మేరకు స్పందించిన వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నేతల ఆధ్వర్యంలో ఇప్పటికే భారీ ర్యాలీ నిర్వహించగా,గురువారం రాత్రి మండలం లోని బడుగువానిలంక వాసులు వెన్నెలకు న్యాయం జరగాలని కొవ్వత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. బీవీలంక నుంచి మొదలుకొని సుమారు మూడు కిలోమీటర్ల మేర చెముడులంక రామాలయం వరకు అవగాహన ర్యాలీ జరిగింది. చెముడు లంక రామాలయం వద్ద నిరసన తెలుపుతూ వెన్నెలకు జోహార్లు అర్పించారు.

బాణసంచా దుకాణాల స్థలం పరిశీలన

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి సిఐ సుమంత్,ఎస్ ఐ శ్రీను నాయక్ అగ్నిమాపక అధికారితో కలిసి తాత్కాలిక లైసెన్సు దుకాణం స్థలాన్ని సందర్శించారు. శుక్రవారం బాలసంచా దుకాణ స్థలాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు సిఐ సుమంత్, ఎస్సై శ్రీను నాయక్ ఇవ్వడం జరిగింది.

రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - అనపర్తి : రాజమండ్రి - కాకినాడ కెనాల్ రోడ్డు చాలా ప్రధానమైనదని దాదాపు 9 నియోజకవర్గాల ప్రజలు ఈ రోడ్డు మీదుగా ప్రయాణం చేస్తారని ఈ రోడ్డు అధ్వానంగా తయారు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాజమండ్రి - కెనాల్ రోడ్డు మరమ్మత్తు పనులకు స్థానిక కెనాల్ రోడ్డుకు ఎమ్మెల్యే నల్లమిల్లి భూమి పూజ చేసి రూ.6.30 కోట్లతో మరమ్మతు పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 12 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా రూ.230 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ పూర్తి కాలేదని తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి రోడ్డుపై దృష్టి సారించినప్పటికీ టెండర్ వేసిన సంస్థ నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో తిరిగి వేరే టెండర్ ఇవ్వడానికి అవకాశం లేక ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందన్నారు. తర్వాత అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం కనీసం రోడ్డు మరమ్మతు పనులకు కూడా పూనుకోకపోవడంతో రోడ్డు అధ్వానంగా తయారవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. నేడు కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు ప్రాముఖ్యతను తెలుపుతూ నేషనల్ హైవేగా మార్చాలని ప్రతిపాదనలు పంపామని చెప్పారు. దీనికి సుమారు రెండు ఏళ్ళు సమయం పడుతుంది కాబట్టి అప్పటివరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా రూ.6.30 కోట్ల నిధులు కడియం - బిక్కవోలు జూన్ రోడ్డు మరమ్మతులను చేపట్టడం జరిగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వివరించారు. టీడీపీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను),సిరసపల్లి నాగేశ్వరరావు, రావాడ నాగు, కర్రి వెంకటరామారెడ్డి, ఓగిరెడ్డి రాధ, ఎన్ ఆర్ కె ప్రసాద్ రెడ్డి పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

అపార్‌ను వేగవంతం చేయండి

విశాలాంధ్ర - కొత్తపేట : ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్)ను వేగవంతం చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ డిప్యూటీ కలెక్టర్ ఏ మధుసూదన్ రావు ఉపాధ్యాయులకు సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటి జడ్పీ హైస్కూల్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా పాఠశాల విద్యార్థుల హాజరు, మంచినీరు, టాయిలెట్లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించారు. ఆహారాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అపార్ డేటా ప్రోగ్రెస్‌ను ఇంచార్జ్ హెచ్ఎం బండారు శ్రీనివాస రావును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అపార్ డేటాను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర శిక్ష అభియాన్ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి : జ్యోతుల నవీన్

విశాలాంధ్ర - జగ్గంపేట : డీఎస్సీ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని మీరంతా ఉపాధ్యాయులు కావాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆకాంక్షించారు. స్థానిక గోకవరం రోడ్డులో కాపు కళ్యాణ మండపంలో శుక్రవారం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. తొలుతగా సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. టెట్ కోచింగ్ తీసుకున్న వారు 80% శాతం అవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగాల్లో కూడా అత్యధిక శాతం ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని, ఇది ప్రభుత్వం ద్వారా ఇచ్చే కోచింగ్ కాదని మా కార్యకర్తల సహకారంతో అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపిపి తోట రవి, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, టిడిపి నాయకులు కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, జీను మణిబాబు, జనపరెడ్డి బాబు, బుర్రి సత్తిబాబు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - గండేపల్లి : ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా సూరంపాలెం ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలోని ఫోరెన్సిక్ సైన్స్ విభాగానికి చెందిన 54 మంది విద్యార్థులు రమణయ్యపేట బాపన్నదొర కాలనీలోని ఆశ్రమ శ్రవణ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ప్రోగ్రాం ఆఫీసర్ విద్యాసాగర్ నేతృత్వంలో విద్యార్థులు 36 మంది వృద్ధులకు, 15 మంది సిబ్బందికి మద్దతుగా 100 కిలోల బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. హోమ్ డైరెక్టర్, వీ అప్పారావు, సద్భావన మరియు సమాజ స్ఫూర్తిని పెంపొందించడం కోసం కళాశాల యొక్క సహకారానికి అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్ విద్యార్థులను అభినందించారు.

28న జాబ్‌మేళా

విశాలాంధ్ర - కాకినాడ : 'వికాస' ఆధ్వర్యంలో ఈనెల 28న 'వికాస' కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడలో 'జాబ్‌మేళా' నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో భవి క్రియేషన్స్ ప్రై.లి.లో సేల్స్ మీడియా మేనేజర్, ఎస్.ఇ.ఒ., వీడియో ఎడిటర్, గ్రాఫిక్ డిజైనర్, టెలికాల్స్, మార్కెటింగ్ మేనేజర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, వెబ్ డెవలపర్, కంటెంట్ రైటర్, ఆఫీస్ బాయ్, క్వాలిటీచెక్కర్, యుఐ & యుఎక్స్ డిజైనర్, రిప్యూటెడ్ ఫార్మా కంపెనీలో టెక్నీషియన్, కెమిస్ట్, హోండాయ్ మోబీస్, ఎక్స్‌పీరియన్సెస్, పానాసోనిక్, ఇసుజుమోటార్స్ & ఇండో ఎంఐఎం కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బి టెక్, & ఎంబిఎ ఉత్తీర్ణులైన 35సం.లోపు అభ్యర్థులు అర్హులు. నెలకు రూ.12,000/- నుంచి రూ.20,000 వరకు జీతం+ఇన్సెంటివ్స్, భోజనం, వసతి & రవాణా సౌకర్యం ఉంటుంది. 28న 'వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ' వద్ద ఉదయం 9 గం.లకు సర్టిఫికేట్స్ జెరాక్స్‌లతో హాజరుకావలెను. వివరాలకు 7799376111, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు, వికాసజాబ్స్.కాం సంప్రదించవలెను.

ఏజీపీగా విద్యా ప్రసన్న

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు న్యాయస్థానం ఏజీపీ గా (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ప్రముఖ లాయర్ బూసి విద్యా ప్రసన్న బాధ్యతలు స్వీకరిం చనున్నారు. పేదలు, మహిళా పక్షపాతిగా, బడుగు బలహీ నవర్గాల ప్రతినిధిగా, వారి సమస్యలపట్ల పూర్తి అవగాహన ఉన్న బూసి విద్యా ప్రసన్న ఏజీపీగా ఎంపిక అవ్వడం అభినం దనీయమని పలువురు ప్రశంసించారు. తాడితులు, పీడితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేట్లు చూస్తానని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

రోగులకు సరైన వైద్యం అందటం లేదు: ఎంపీటీసీ

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం వాకతిప్ప గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల నిర్లక్ష్య వైఖరి వలన రోగులుకు సరైన వైద్యం అందుటలేదని ఆ గ్రామ ఎంపీటీసీ కుంచె ప్రసన్న కుమార్ ఆరోపించారు. శుక్రవారం పిహెచ్‌సికి అదనపు జిల్లా వైద్య అధికారిని భరత్ లక్ష్మి సందర్శనకు వచ్చిన సందర్భంగా ఎంపీటీసీ ప్రసన్న కుమార్ మీడియా ప్రతినిధుల సమక్షంలో వైద్యులు వైఖరిని తప్పు పట్టారు. గత యేడాది వాకతిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థిని గుర్తు తెలియని విషపురుగు కాటువేస్తే, పిహెచ్‌సి వైద్యశాలలో సరైన చికిత్స అందక మృత్యువాత పడ్డాడని ఎంపీటీసీ మీడియా వద్ద వాపోయారు. ఇదే గ్రామానికి చెందిన ఒక మహిళ వైద్యం కొరకు హాస్పటల్‌కి వస్తే వైద్యుల నిర్లక్ష్య ధోరణి వలన వ్యాధి ముదిరి కాకినాడ ప్రభుత్వ హాస్పటల్‌లో మరణించిందని ఎంపిటిసి, బాధిత కుటుంబీకులు ఆరోపించారు. సంబధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వైద్యశాలలో రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, నాణ్యమయిన వైద్యం పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నరేష్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెంలో గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల హ్యూమానిటీస్ అండ్ బేసిక్ సైన్సెస్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఎమ్ నరేష్ అన్నా యూనివర్సిటీ, చెన్నై నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. డా కె శివ నేతృత్వంలో 'కంపోసిట్ వెల్డింగ్ (ప్రొడక్షన్ క్యారెక్టరైజేషన్ అండ్ ఫ్రిక్షన్ స్టిర్ వెల్డింగ్ ఆఫ్ టైటానియం బోరైడ్ రే ఎన్ ఫోర్స్ అల్యూమినియం మాట్రిక్స్ కంపోసిట్స్)' అనే అంశం పై అతను సమర్పించిన థిసిస్‌కు ఈ డాక్టరేట్ పొందారు అని తెలిపారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ రమేష్ అభినందించారు.

పశుగణన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బిక్కవోలు : పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ 1919 నుండి ప్రతి ఐదు ఏళ్లకోసారి దేశవ్యాప్తంగా పశువుల గణనను నిర్వహిస్తోందని పశు పోషకులకు మేలు చేకూర్చే విధంగా పథకాలను అమలు చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బిక్కవోలు పశు వైద్యశాల వద్ద 21వ అఖిలభారత పశుగణన ప్రారంభించి ఎమ్మెల్యే నల్లమిల్లి పోస్టర్ను ఆవిష్కరించారు.

రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి : మంత్రి

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్రాన్ని పునఃవైభవంలోనికి తీసుకొని రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి సారధ్యంలో మంత్రి మండలి పూర్తి స్థాయిలో పనిచేస్తున్నదని తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం కొవ్వూరు విచ్చేసిన మంత్రి రామానాయుడు టీడీపీ పార్టీ కార్యలయంలో నాయకులతో సమావేశమైయ్యారు. అనంతరం మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలనా వ్యవస్థని పూర్తిగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. అసంఘటిత కార్మికులను ప్రక్కనపెట్టి ఇసుక దోపిడికి పాల్పడు సామాన్యులకు ఇసుక అందకుండా చేసారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇసుకను పూర్తిగా ఉచితంగా ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ప్రజలందరి అవసరాలను గుర్తిస్తూ వారి సమస్యలను పరిస్కరించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని చెప్పారు. అనంతరం ఇసుక రిచ్ పరిశీలించారు. ఇసుక బుకింగ్ ప్రక్రియ, రవాణా వ్యవస్థను పరిశీలించడం జరిగింది. కొవ్వూరు మండలం పరిధిలోని వాడపల్లి ఔరంగాబాద్ వద్ద ఇసుక రీచులను పరిశీలించి అక్కడ నుండి రాజమండ్రి వెళ్ళారు. పార్టి కార్యలయానికి విచ్చేసిన మంత్రి నిమ్మల రామానాయుడిని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు దుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,కొవ్వూరు మున్సిపల్ కమిషనర్నరేంద్రబాబు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మునిసిపల్ చైర్మెన్ సూరపనేని చిన్ని, జనసేన పార్టి నియోజకవర్గ ఇంచార్జ్ టివి రామారావు, జనసేన పార్టి నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు తదదితరులు పాల్గొన్నారు.

పేదలకు టిడ్కో గృహాలు అందజేత : మంత్రి

విశాలాంధ్ర - రామచంద్రపురం : రామచంద్రపురం పట్టణంలోని మూడు నిరుపేద కుటుంబాలకు టిడ్కో గృహాలు అందజేయడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం రామచంద్రపురం కొత్తూరులో ముగ్గురు నిరుపేదలకు టిట్కో గృహాలను అందజేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తొలుత రిబ్బన్ కట్ చేసి ముగ్గురు లబ్ధిదారుల కుటుంబాలతో మంత్రి గృహప్రవేశం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలోని మూడు నిరుపేద కుటుంబాలకు టిట్కో గృహాలు మంజూరు చేసి అలాట్మెంట్ లెటర్లు అందించడం జరిగిందన్నారు. వీరిలో మామిడి దుర్గమ్మ కుటుంబం రామచంద్రపురం పట్టణం పెద్ద వంతెన దగ్గర గల వెల్ల రోడ్డు చెట్టు కింద గత పది సంవత్సరాలుగా సిమెంటు తూరలో నివాసముంటున్నారని వారికి గతంలో ఇచ్చిన హామీ మేరకు సింగిల్ బెడ్ రూమ్ టిట్కో గృహాన్ని కేటాయించడం జరిగిందన్నారు. రామచంద్రపురం పట్టణానికే చెందిన చిన్న వయసులోనే భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్న దోమలపాటి నవిత, నిరుపేదరాలైన కొమ్మూరి ప్రమీలకు కూడా సింగిల్ బెడ్ రూమ్ టిట్కో గృహాలను అందజేశామన్నారు. వీరందరికీ అలాట్మెంట్ లెటర్లతో పాటు నిత్యావసర సరుకులు, కూరగాయలు బట్టలు దుప్పట్లు కూడా ఇచ్చినట్టు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో చిన్న వయసులోనే భర్త చనిపోయి జీవనోపాధి లేక నిరుపేదలుగా ఉన్న మహిళలను 120 మందిని గుర్తించామని తెలిపారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ సహకారంతో 90 శాతం రాయితీతో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. మిగిలిన 10 శాతం లబ్ధిదారుల తరఫున ఆయనే స్వయంగా భరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ఓమ్మి అయ్యప్ప నాయుడు, టిడ్కో సిఎల్టిసి బిందు మాధవి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన షరతులు ఉపసంహరించాలి

విశాలాంధ్ర - రాజమండ్రి గ్రామీణం : భారత భీమా సంస్థ (ఎల్ఐసి)ఏజెంట్లుకు న్యాయం జరగకుంటే దేనికైనా సిద్ధమేనని రూరల్ బ్రాంచ్ లియాఫి యూనియన్ అధ్యక్షులు అదిమూలం సాయిబాబా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీమా ఏజెంట్లు జీవితాలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్న నూతన షరతులను తక్షణమే ఉపసంహరించకపోతే తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం రూరల్ బ్రాంచ్ లియాఫి యూనియన్ అధ్యక్షులు అదిమూలం సాయిబాబా ఆధ్వర్యంలో చెప్పటిన నిరసనదీక్ష శుక్రవారం నాటికి 19 రోజుకి చేరింది. దీనిలో భాగంగా మధ్యాహ్నం విరామం సమయంలో రూరల్ బ్రాంచ్ ప్రాంగణంలో ఏజెంట్లు అదిక సంఖ్యలో హాజరై మానవహారం నిర్మించి ఎల్ఐసి అధిష్ఠానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అల్ ఇండియా లియఫీ పిలుపు మేరకు నిరసన చేపట్టామన్నారు. 2024 అక్టోబర్ ఒకటి నుండి బీమా పాలసీల్లో పేను మార్పులు తీసుకువచ్చారని, దానిలో భాగంగా ఏజెంట్లుకి ఆదినుండి ఇచ్చే కమిషన్ తగ్గించడంతో పాటుగా క్లాబాక్ విధానాన్ని అమలు చేయడం సరికాదని దుయ్యబట్టారు. అక్టోబర్ 28న నో బ్యాగ్ డే చేపట్టాలని, దీనిని ప్రతి ఏజెంట్ సహకరించి విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు. లియాఫీ యూనియన్ కార్యదర్శి ఐ.రవి కుమార్, కోశాధికారి యర్నగుల రామ్మోహన్, డివిజనల్ ఉపాధ్యక్షులు జి.కె. చంద్రశేఖర్, సీనియర్ ఏజెంట్లు ఎ.కృష్ణ,దేగల సత్యనారాయణ, కొన సతీష్, అన్నందేవుల అన్నవరం, చిక్కాల దేవనందం, ఏజెంట్లు పాల్గొన్నారు.

జెఎన్‌టీయూకే విద్యార్థులకు ఇండస్ట్రీ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం అలూమ్ని ఆడిటోరియంలో జెఎన్‌టియుకె ఐఐఐపి అండ్ టి డైరెక్టరేట్, అమెరికన్ టెలీఫోన్ & టెలీగ్రాఫ్ (ఏటి అండ్ టీ) కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో యుసిఇకెలోని బీటెక్ సిఎస్ఈ, ఈసిఈ తృతీయ సంవత్సరం, ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ఇండస్ట్రీ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఐఐఐపి అండ్ టీ డైరెక్టర్ ప్రొ బిటి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏటి&టి కంపెనీ ఆసియా-పసిఫిక్ రీజనల్ హెడ్ పద్మజా శ్రీరామ్, సీనియర్ స్పెషలిస్ట్ ఎస్ గోపీనాధ్ రీసోర్స్‌పర్సన్స్‌గా వ్యవహరించారు. యుసిఇకె ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా కరుణ అరవ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏటి&టి ఆసియా-పసిఫిక్ రీజనల్ హెడ్ పద్మజా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ టెలీఫోన్ సేవలకు అమెరికాలోని ఏటి&టి కంపెనీ పేరుగాంచడంతో పాటు ప్రపంచంలో మూడవ అతిపెద్ద టెలీకమ్యూనికేషన్స్ కంపెనీ అని తెలిపారు. ప్రస్తుత సాంకేతిక రంగంలో ప్రపంచంలో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ఏటి&టి కంపెనీ ఆసియా-పసిఫిక్ రీజనల్ హెడ్ పద్మజా శ్రీరామ్, సీనియర్ స్పెషలిస్ట్ ఎస్ గోపీనాధ్‌లు విసి ఛాంబర్‌లో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణని మర్యాదపూర్వ కంగా కలిసి ఏటి&టి కంపెనీ కార్యకలా పాలను, చేపడుతున్న ప్రాజెక్ట్‌ల ను వివరించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్, ఐఐఐపి& టి డైరెక్టర్ ప్రొ బిటి కృష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ ఎన్ మోహన్‌రావు, సిఎస్ఈ విభాగాధిపతి ప్రొ ఎన్ రామకృష్ణయ్య, ఈసిఈ విభాగా ధిపతి డా బి లీలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - కరప : రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు కరప మండలం రేలంగి జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ఇద్దరు విద్యా ర్థులు ఎంపిక కావడం జరిగిం దని పాఠశాల ప్రధానో పాధ్యా యులు కే భారతీయ తెలిపారు. జావిలెన్ త్రో, 200 మీటర్లు పరుగు పందెంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి సిహెచ్ కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

భాష నైపుణ్యంలో విద్యార్థులు పట్టు సాధించాలి

విశాలాంధ్ర - సామర్లకోట : ప్రాథమిక స్థాయి నుంచి హైస్కూల్ స్థాయి వరకు ప్రతి విద్యార్థి భాష నైపుణ్యాలతో పాటు గణితంలో చతుర్విధ ప్రక్రియలుపై పూర్తి స్థాయి పట్టు సాధించేలా టీచర్లు అందరూ శ్రద్ధ వహించాలని సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి 1 వై శివ రామ కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో జరుగుతున్న ప్రత్యేక తరగతు లను, రెమిడియల్ క్లాస్‌లను ఆకస్మికంగా పరిశీలించారు. పాటశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తరగతులు, విద్యార్దుల అభ్యాసన స్థాయిలను స్వయంగా పరిశీలించి, విద్యార్దులకు దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు బి శ్రీలక్ష్మీ, జి బేబీ రాణి తదితరులున్నారు.



భద్రతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - పెదపూడి : బాణసంచా విక్రయాల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని తాహసిల్దార్ సీతాపతి రావు, ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం దీపావళి బాణసంచా షాపులు, షరతులు, తీసుకోవ లసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఎమ్ఎస్ఎన్ రెడ్డి, విఆర్ఓ, కార్యదర్శులు పాల్గొన్నారు.

27న జీ తెలుగులో డబుల్ఇస్మార్ట్

విశాలాంధ్ర/తూర్పు గోదావరి: జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది.ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్ఎంటర్టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్ప్రీమియర్‌గా అందిస్తోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అద్భుతమైన కథ, కథనంతో పాటు పూరీ జగన్నాథ్ డైరెక్షన్, రామ్ నట విశ్వరూపంతో డబుల్ ఇస్మార్ట్,ఈ నెల 27న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుందన్నారు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుందన్నారు. ఆ అన్వేషణలో హైదరాబాద్‌లోని శంకర్ (రామ్ పోతినేని)సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్‌బుల్ మెమరీట్రాన్స్ ఫర్ జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమా చూడాల్సిందే అన్నారు. రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్, గెటప్ శ్రీను, అలీ, షాయాజీ షిండే, ఝాన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించా రన్నారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్తో రూపొందిన ఈ మాస్ఎంటర్టైనర్ని జీ తెలుగు వేదికగా ఈ నెల 27న మీరు తప్పకుండా చూడాలన్నారు.

పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -కొవ్వూరు : దేశవ్యాప్తంగా 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు చేపట్టిన 21 వ అఖిల భారత పశు గణన పోస్టర్ ను కొవ్వూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పశు గణన భవిష్యత్ ప్రణాళిక మరియు విధాన రూపకల్పనకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ కలగర రంగారావు పెనుమాక జయరాజు , తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉప సంచాలకులు కొవ్వూరు డివిజన్ సుంకవల్లి సత్యనారాయణ గారు, వెంకటరెడ్డి మరియు పశుసంవర్ధక శాఖ డాక్టర్స్, స్టాఫ్ పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు

విశాలాంధ్ర - సీతానగరం: వ్యవసాయ శాఖలో పని చేస్తున్న పలువురు ఉద్యోగులకు పదోన్నతులు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె సూర్య రమేష్ మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు పదోన్నతులు లభించాయని అన్నారు. దీనిలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న శ్రీనివాస్ పెద్దాపురం ఏ డీ ఏగా పదోన్నతి పొందారు అని అన్నారు. అలాగే చినకొండేపూడి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలుగా పని చేస్తున్న గురి ప్రియకు సీతానగరం మండల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా, గాడల గ్రామ వ్యవసాయ సహాయకుడిగా పని చేస్తున్న శాంసన్ కోరుకొండ మండల క్లస్టర్‌కు వ్యవసాయ విస్తరణ అధికారిగా పదోన్నతి పొందారన్నారు. పదోన్నతులు పొందిన వారికి సహోఉద్యోగులు, రైతులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ :అయినవిల్లిలో వోల్టేజ్ సమస్యను అధిగమించి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసేందుకై సుమారు రూ 206 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 400 కె.వి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మెగా ఇంజనీరింగ్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని అయినవిల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 400 కేవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు పారిశ్రామికవేత్తలు ఆక్వా రంగం గృహవరాలకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేసేందుకై ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులో తేవాలని సూచించారు. రావులపాలెం నుండి అయినవిల్లి వరకు సుమారు 36 టవర్లను నిర్మించి నాణ్య మైన విద్యుత్తును నిరంత రాయంగా సరఫరా చేసేం దుకు అన్ని చర్యలు పటి ష్టంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రాజబాబు, డిఈలు పుల్లయ్య పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - రామచంద్రపురం : అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం రామచంద్రపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని క్యాంప్ ఆఫీసులో అందించారు. రామచంద్రపురం మండలం ఉండూరు గ్రామానికి చెందిన అనుసూరి రాంబాబు, రామచంద్రపురం పట్టణానికి చెందిన గుత్తుల ముత్యాల రాజు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలని సెప్టెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రినిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారి అనారోగ్య సమస్యలను గుర్తించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో నిధులు విడుదల చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40 వేల చెక్కును అనుసూరి రాంబాబుకు, రూ.75699 చెక్కును గుత్తుల ముత్యాల రాజుకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించాలి : చలసాని

విశాలాంధ్ర -ఏలూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక ప్రైవేటీకరణ విధానాలపై ఏఐటీయూసీ నిర్వహిస్తున్న పోరాటాల్లో అనుబంధ ఉద్యోగ, కార్మిక సంఘాలు క్రియాశీలక పాత్ర పోషించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు పిలుపునిచ్చారు. అదేవిధంగా త్వరలో జరగబోయే వ్యవస్థాపక దినోత్సవం, పాఠశాలల ఆయాల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఏలూరులోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మగారాన్ని ప్రైవేట్ పరం చేయడానికి తీవ్రంగా కృషి చేస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా ఫ్యాక్టరీ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు ఏఐటీయూసీ పూర్తి మద్దతు యిస్తుందని చెప్పారు. 2024 అక్టోబర్ 31న ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏలూరు జిల్లాలో ఏఐటీయూసీ అనుబంధ ఉద్యోగ, కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. నవంబర్ 10న ఏలూరులో జరగనున్న ఏఐటీయుసి అనుబంధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయడానికి ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు అహర్నిశలు కృషి చేయాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు కార్యకలాపాల రిపోర్టును సమర్పించారు. సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఏఐటీయూసీ నిర్మాణానికి, అభివృద్ధికి పార్టీపరంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు కే. కృష్ణమాచార్యులు, తొర్లపాటి బాబు, చాట్ల పుల్లారావు, బండి వెంకటేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, కే విగ్నేష్, భజంత్రీ శ్రీనివాసరావు, డి.లక్ష్మణ మూర్తి, కుంచే వసంతరావు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, మరియు అమ్మకాలకు సంబంధించిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను కాకినాడ నగరంలో శుక్రవారం ఉదయం ప్రారంభించారు. నగరంలోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలోని ఉన్న ఓల్డ్ మీ సేవ కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను మెప్మా పీడీ ప్రియంవద ప్రారంభించారు. మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి వెంకట్రాజు, మెప్మా సీఓలు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో పలు ఉత్పత్తులను ఏర్పాటు చేశారు.

12 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు : జేసీ

విశాలాంధ్ర- ఏలూరు :ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇంతవరకు రూ. 2.79 లక్షల విలువైన 12.040 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సమీపంలోని రైస్ మిల్లుకు తరలించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. రైస్ మిల్లరు రశీదు ఇచ్చిన 48 గంటలలోపే రైతు అధార్ అనుసంధానిత బ్యాంక్ ఖాతాలో ధాన్యం సొమ్ము జమ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఏలూరు జిల్లాలో నేటి వరకు సుమారు 39.10 లక్షల మంచి స్థితిలో ఉన్న గోనే సంచులు మిల్లర్ల చేత బాగు చేయించి రైతు సేవా కేంద్రాలకు పంపేందుకు సిద్ధంగా ఉంచామన్నారు. నేటి వరకు 15 లక్షల గోనే సంచులు ప్రాథమిక అగ్రికల్చర్ సహాయక సంఘాలు, డిసిఎంఎస్ గొడౌన్లలో ముందస్తుగా నిల్వ ఉంచి రైతులకు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయడమైనదన్నారు. జిల్లాలో ప్రొక్యూర్మెంటు సపోర్టింగ్ ఏజన్సీలైన కొ-అపరేటివ్ సొసైటి (పిఏసిఎస్)ల ద్వారా 164, డిసిఎంఎస్‌ల ద్వారా 75, రైతుల ఉత్పత్తి సంస్థల(ఎఫ్పిఓఎస్)ల ద్వారా 11 రైతు సేవా కేంద్రాలు వెరశి 250 ధాన్యం కొనుగోలు కేంద్రములుగా ఏర్పరిచి రైతు సేవా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసి ప్రొక్యూర్మెంటు సపోర్టింగ్ సంస్థలు ద్వారా ధాన్యం కొనుగోలుకు అవసరమైన డేటా ఎంట్రి ఆపరేటర్లు (డీఈవో)ను, సాంకేతిక సహాయకులు (టిఏ)ను, సహాయకులు (హెల్పర్)లను నియమించామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఫోన్ ద్వారా రైతుల సందేహాలపై తగిన సలహాలు, సమాచారం పొందడానికి, ఫిర్యాదులు వాటి పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూం 7702003584, టోల్ ఫ్రీ 18004256453) ఏర్పాటు చేసినట్లు జేసీ దాత్రి రెడ్డి తెలిపారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని మెట్టి చింతలో సారా బట్టీలపై శుక్రవారం ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. ఈ దాడులో సారా తయారీకి ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించిన సామాగ్రిని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎక్సైజ్ సీఐ పి శివప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ పి వంశీ రామ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ : ఎంపీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పార్లమెంట్ పరిధిలో పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురువారం ఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. కాకినాడ జిల్లాలో కాకినాడ, తుని, సామర్లకోట రైల్వే స్టేషన్లను అత్యాధునిక హంగులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రధాని మోదీ, రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన కేంద్రం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆమోదం తెలిపిన పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు ఖరారు చేసి, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని రైల్వే శాఖ మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే రాజధాని అమరావతికి 2, 275 కోట్లతో కొత్త రైల్వే లైన్ మంజూరు చేయడం శుభపరిణామన్నారు. 57కి. మీ కొత్త రైల్వే లైన్ నిర్మాణం దేశంలో ప్రధాన మెట్రో నగరాలను, ఏపీలో ప్రధాన పోర్టులకు అనుసంధానం చేయడం వల్ల రాజధాని శరవేగంగా అభివృద్ధి చెందడంతో పాటు, పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషితో ఏపీలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం పట్ల ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

చోరీ ఫోన్లు నియోగంతో ఇబ్బందులు : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : చోరీకి గురైన సెల్ఫోన్లను వినియోగించి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సూచించారు. శుక్రవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూ.21 లక్షల 56 వేల రూపాయలు విలువైన 154 సెల్ఫోన్లను బాధితులకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు మధ్య ప్రాంతాల్లో తిరుగుతున్నప్పుడు తమ సెల్ ఫోన్ లను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అజాగ్రత్తగా ఉన్నా, నిర్లక్ష్యంగా ఉన్న సెల్ ఫోన్ అపహరణకు గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. ఇటీవల కాలంలో నేరాలు పెచ్చుమీరిన నేపథ్యంలో సెల్ఫోన్ చోరీ చేసిన వ్యక్తులు నేరస్తులకు విక్రయించడం జరుగుతుందని, తద్వారా ఆ సెల్ఫోన్ నేరానికి వినియోగించి ఉంటే కొనుగోలుదారులు ఇబ్బందులకు గురవుతా రని చెప్పారు. సెల్ఫోన్ చోరీ గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన 9550351100 కు వాట్సాప్ లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఇప్పటివరకు 3668 సెల్ ఫోన్ చోరీకి గురికాగా 13 విడతలుగా రూ.3,33,39,684 కోట్లు విలువ కలిగిన 1760 సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించినట్లు వివరించారు. రాష్ట్రంలోని ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్ జిల్లా, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, విశాఖపట్నం, తూర్పుగోదావరి, విజయనగరం, విశాఖ, తెలంగాణ తదితర ప్రదేశాల నుండి సెల్ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, సిసిఎస్, సైబర్ క్రైమ్ సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ సందర్శన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఫ్యామిలీ ఘర్షణలను పరిష్కరించేందుకు పెద్దాపురం పోలీస్ సబ్‌డివిజన్‌లో కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఏలూరు ఐజి జీవీజీ అశోక్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వార్షిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం వార్షిక తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. అనంతరం ఐజి అశోక్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు రోడ్డు ప్రమాదాలు కాస్త తగ్గాయి అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు జాతీయ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. స్కూళ్లు కాలేజీలు వద్ద జరుగుతున్న ఈవి టీజింగ్‌ను అరికట్టేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాట్లు చేసినట్లు ఐజి అశోక్ కుమార్ తెలియజేశారు. ఆయన వెంట కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్, పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సిఐ సూరి అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి : కమిషనర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ప్రజా విజ్ఞాపనల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ అన్నారు. శుక్రవారం శారదమ్మ గుడి వద్ద గల నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంపై కమిషనర్ సమీక్షించారు. ఈ సమావేశంలో కమిషనర్ భావన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం అందిన ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

క్షయ వ్యాధి గుర్తింపునకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో క్షయ వ్యాధిని గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టిబి అధికారి డా రోనంకి రమేష్ సంయుక్తంగా శుక్రవారం టిబి ఫోరమ్ మరియు టిబి ముక్త్ పంచాయత్ గురించి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టీబీ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వం అందించే మందులు, పౌష్టికాహారంతో పాటు కాకుండా టీబీ వల్ల ఇతర జబ్బులకు ఒక్కొక్క పేషెంట్ అదనంగా ఎన్ని నిధులు ప్రతినెల ఖర్చు చేస్తున్నారో వచ్చే సమావేశం నాటికి వివరాలు అందజేయాలని ఆయన సూచించారు. ఈ వివరాలు బట్టి వారికి సహాయ సహకారాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. టీబీ రోగులకు పౌష్టికాహారం అందించేందుకు ఎవరైనా ఒక రోగికి నెలకు రూ.700లు అందించేందుకు పేషెంట్లను దత్తత తీసుకోవచ్చున్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి అధికారి రమేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, టీబీ లక్షణాల గురించి, టీబీ వ్యాధి వ్యాప్తి గురించి, టీబీ చికిత్స గురించి, టీబీ నిర్మూలన గురించి, టిబి ముక్తి పంచాయతీ ఆవశ్యకత గురించి, నిక్షయ్ మిత్ర గురించి, న్యూట్రిషనల్ సపోర్ట్‌కు అయ్యే ఖర్చు రూ.700 గురించి, టిబి ఫోరం సమావేశానికి హాజరైన సభ్యులకు తెలియజేశారు. ఈ 14 పంచాయతీలకు మహాత్మా గాంధీ కాంస్యరంగు విగ్రహాలను మరియు టిబి ముక్తి పంచాయితీలకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ ప్రధానం చేశారు. జిల్లాలోని టిబి ఫోరమ్ సభ్యులు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.